# విజయనగరం జిల్లా లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లు,మరియు మిని అంగన్వాడీ కార్యకర్తలఖాళీలను భర్తీకొరకు Notification జారీ చేయడం అయినది

విజయనగరం జిల్లాపరిధిలో ప్రస్తుతము **10**అంగన్వాడీ కార్యకర్తలు, **73** అంగన్వాడీ హెల్పర్లు మరియు **3**మిని అంగన్వాడీ కార్యకర్తలపోస్టులు ఖాళీగా యున్నవి. సదరు పోస్టులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయుట కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు దరఖాస్తులు తే.23.05.2022దీ సాయంత్రం 5.00 గంటల లోగా దిగువ పేర్కొనబడిన సంబంధిత శిశు అభివృద్ధి పధకపు అధికారిణి, ఐ.సి.డి.యస్ ప్రోజెక్టు వారి కార్యాలయమునకు నేరుగా గానీ/ పోస్టు ద్వారాగానీకార్యాలయ పని దినముల లో మాత్రమె అందజేయవలెను. ప్రాజెక్ట్ ల వారీగా ఖాళీగా ఉన్న అంగన్ వాడీ కేంద్రముల జాబితా జత పరచడం అయినది.

| Sl. No. | Name of the Project | No. of vacancies in the District as per roaster fixed by the CDPOs for issue of Notification | | | |
|---|---|---|---|---|---|
| | | AWW | AWH | MINI | Total |
| 1 | Badangi | 0 | 3 | 0 | 3 |
| 2 | Bobbili (U) | 0 | 2 | 0 | 2 |
| 3 | Cheepurupalli | 0 | 7 | 0 | 7 |
| 4 | S.Kota | 0 | 3 | 1 | 4 |
| 5 | Viyyampeta | 0 | 5 | 0 | 5 |
| 6 | Gajapathinagaram | 2 | 5 | 0 | 7 |
| 7 | Bobbili (R) & RB Puram of ICDS Salur | 0 | 3 | 0 | 3 |
| 8 | Gantyada | 1 | 8 | 0 | 9 |
| 9 | Bhogapuram | 2 | 3 | 2 | 7 |
| 10 | Nellimarla | 1 | 3 | 0 | 4 |
| 11 | Vizianagaram (U) | 1 | 14 | 0 | 15 |
| 12 | Rajam & Vangara of ICDS Veeraghattam. | 3 | 17 | 0 | 20 |
| 13 | TOTAL | **10** | **73** | **3** | **86** |

గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడును. అభ్యర్థులు వారి పూర్తి వివరములతో దరఖాస్తు చేయవలెను. దరఖాస్తుతో పాటు వారి యొక్క కులము, నివాసము మొదలగు ధృవ పత్రముల నకళ్ళు గెజిటడ్ అధికారిచే అటెస్టేషన్ చేయించి జతపరచవలెను.

అంగన్వాడి కార్యకర్త, అంగన్వాడీ హెల్పరు మరియు మిని అంగన్వాడీ కార్యకర్త పోస్టు కొరకు దరఖాస్తు చేయు అభ్యర్థులు ఆ గ్రామ స్థానిక వివాహిత అయి ఉండి **తే.01.07.2021 దీ** నాటికి 21-35 సం,,ల లోపు వయస్సు కలిగి యుండవలెను.

అభ్యర్థులు 10 వ తరగతి ఉత్తీర్ణులై యుండవలెను. SC , ST హేబిటేషన్ఏరియాలలో గల షెడ్యూల్డ్ కులాల మరియు తెగల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెను మరియు SC, ST హేబిటేషన్ లలో పోస్టులకు 21 సం,,లు నిండిన అభ్యర్ధి లేని యెడల 18 సం,,లు నిండిన అభ్యర్ధిని 10 వ తరగతి పాసైన వారు లేని యెడల 8 వ తరగతి పాసైన అభ్యర్ధిని పరిగణన లోనికి తీసుకొనబడును. అట్టి అభ్యర్ధి నియామకము ఒక సంవత్సరం కాంట్రాక్టు ప్రాతిపదిక పై యుండును. ఆమె కనీస విద్యార్హత పొందువరకు లేదా అర్హత గల స్థానిక షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు లభ్యమయ్యే వరకు ప్రతీ సంవత్సరము పని ప్రతిభా ఆధారముగా కాంట్రాక్టు పునరుద్ధరింపబడును.

రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సంబంధిత ఖాళీలకు కేటాయించిన కేటగిరీ చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.

వికలాంగులైనచోఅతితక్కువస్థాయిఅంగవైకల్యముకలిగినఅంగన్వాడీకేంద్రములలోప్రీస్కూల్అమలుజరపగలిగినవారినిమాత్రమేపరిశీలించబడును. అంధులువేరొకరిసహాయములేకుండాతమపనులుతాముచేసుకోగలిగి, పిల్లల రక్షణచేసుకోగలిగివుండాలి.వినికిడిలోపముఉన్నవారువినికిడిసహాయయంత్రముతోఅంగన్వాడీకేంద్రములలోపిల్లలు , తల్లులుచెప్పినవిషయములుఅర్ధంచేసుకునితిరిగివారికిఅర్ధమయ్యేరీతిలోచెప్పగలిగిఉండవలెను.

జిల్లాస్త్రీశిశుసంక్షేమమరియుసాధికారితఅధికారిణి

విజయనగరం